క్లుప్తంగా

పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట : తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్)లో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ వాణి బుధవారం తెలిపారు. మహమ్మద్ నస్రీన్ (ఎంఏ) ఇస్లామిక్ స్టడీస్ లో 8వ ర్యాంక్, జాటోత్ ప్రియాంక (ఎమ్మెస్సీ) మైక్రో బయాలజీ లో 46వ ర్యాంక్, జాటోత్ ప్రియాంక (ఎంఎస్సీ) జువాలజీ లో 149వ ర్యాంక్, సారిక లక్ష్మీ ప్రసన్న (ఎం కామ్)–178వ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా నలుగురు విద్యార్థులకు 200 లోపు 4 ర్యాంకులు వచ్చాయని తెలిపారు.

తొండ గ్రామ పాఠశాలను సందర్శించిన ఢిల్లీ బృందం


విద్యార్థులతో మాట్లాడుతున్న ఢిల్లీ బృందం

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మండలం తొండ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఢిల్లీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదిలో బోధనను పరిశీలించి బోధనలో పాటిస్తున్న మెళకువలు తెలుసుకున్నారు. తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఎఫ్ఎల్ఎన్‌ను పరిశీలించారు. బృందం సభ్యురాలు పూజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఉపాధ్యాయులు మురళీ, మంగతాయి, శ్రీనివాస్, జానిబేగం పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అర్వపల్లి: మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, నోడల్ అధికారి,కుంభం ప్రభాకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సన్మానించారు.

తుది ఓటరు జాబితా సిద్ధం

మద్దిరాల : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల దృష్ట్యా తుది ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం మద్దిరాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన ఓటర్ జాబితా ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. మొత్తం మండలంలో 25,307 మంది ఓటర్లు ఉండగా అందులో 12,569 మంది పురుషులు, 12,738 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంఈఓ రవికుమార్ పాల్గొన్నారు.

అర్వపల్లి: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను బుధవారం అర్వపల్లిలో ఎంపీడీఓ గోపి విడుదల చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ, సిబ్బంది శిల్పిక, కృష్ణవేణి, సంతోష, నవీన్, రాములు, ఉప్పలమ్మ పాల్గొన్నారు.

నూతనకల్: తుది ఓటరు జాబితాను నూతనకల్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం ప్రదర్శించినట్లు ఎంపీడీఓ సునిత తెలిపారు. 10ఎంపీటీసీ స్థానాలకు 53పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మొత్తం 29,066మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు.

బ్రిడ్జి లేక తిప్పలు

- పాలేరు వాగుపై వంతెన కోసం గిరిజనుల ఎదురుచూపులు
- మామిండ్లమడవ-పిర్యానాయక్ తండాల మధ్య నిలిచిపోతున్న రాకపోకలు


మామిండ్లమడవ శివారులోని పాలేరు వాగు వరద ప్రవాహం (ఫైల్)

మద్దిరాల : మండల పరిధిలోని మామిండ్లమడవ, తూర్పుతండా గ్రామ పంచాయతీ ఆవాస తండా అయిన పిర్యానాయక్ తండాకు సరైనా రవాణా మార్గంలేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. మామిండ్లమడవ-పిర్యానాయక్ తండాల మధ్య పాలేరు వాగుపై వంతెన కోసం గిరిజనులు ఎదురుచూస్తున్నారు. వర్షాకాలంలో వాగు ప్రవహించే సమయంలో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయి. నూతన మండలంగా ఏర్పడిన తరువాత తమ తండా వాసుల కష్టాలు తీరుతాయని ఇరుగ్రామాల ప్రజలకు రవాణా సౌకార్యర్థం పాలేరు వాగు పై బ్రిడ్జి వేస్తారని ఆశపడ్డా నిరాశే ఎదురవుతుందని గిరిజనులు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో ఆస్పత్రిలకు వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారులు, పాలకులకు తమ బాధను చెప్పుకున్నప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని అంటున్నారు. గతంలో పిర్యానాయక్ తండాకు చుట్టాల మార్గం వచ్చే క్రమంలో ఓ వ్యక్తి ఆ నీటిలో మునిగి చనిపోయిన సంఘటన కూడా చోటు చేసుకుందిన వాపోయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాలేరు వాగు పై బ్రిడ్జిని ఏర్పాటు చేసి గిరిజన ప్రజల చిరకాల కోరికను నేరవేర్చాలి.

వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి



రవాణా సౌకర్యం బాగుపడినప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. రెండు గ్రామాల మధ్య పాలేరు వాగు ఉండడం వల్ల రేషన్ సరకులకు వెళ్లాలన్న, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ప్రభుత్వం స్పందించి రెండు గ్రామాల మధ్య పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

– కొంపెల్లి లింగమల్లు, మాజీ ఉపసర్పంచ్, మామిండ్లమడవ

యూరియా కోసం రైతుల పాట్లు


తుంగతుర్తి లోని పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులుదీరిన రైతులు


ఆత్మకూర్ పీఏసీఎస్ ముందు యూరియా కోసం వచ్చిన రైతులు

తుంగతుర్తి : యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. బుధవారం తెల్లవారు జామున యూరియా వచ్చిందని తెలియడంతో బుధవారం ఉదయం తుంగతుర్తి పీఏసీఎస్ వద్ద రైతులు బారులుదీరారు. 440 బస్తాల యూరియా రావడంతో సుమారుగా 600 మంది బస్తాల కోసం ఎదురు చూశారు. వచ్చిన యూరియా పూర్తిస్థాయిలో అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీస్ పహారాలో..

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని ఏపూర్ శ్రీసాయి ఫర్టిలైజర్ షాపు, ఆత్మకూర్ పీఏసీఎస్ కేంద్రంలో బుధవారం పోలీసుల పహారా, వ్యవసాయ సిబ్బంది పర్యవేక్షణలో యూరియా పంపిణీ చేశారు. ఆత్మకూర్ పీఏసీఎస్‌కు 20 టన్నులు (444బస్తాలు), ఏపూర్ శ్రీసాయి ఫర్టిలైజర్ షాప్‌కు 25 టన్నులు (566 బస్తాలు) యూరియా అందించారు. విషయం తెలుసుకున్న రైతులు తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్‌లను ఉంచారు. రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేశారు. ఏపూర్‌లో కొద్దిసేపు పంపిణీ సమయంలో తోపులాట జరగగా.. పోలీసుల ప్రమేయంతో క్యూలైన్ లో ఉండి రైతులు యూరియాను తీసుకెళ్లారు.

వికలాంగ, వయోవృద్ధులకు ఆసరాగా ఉండాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్


వికలాంగ, వయోవృద్ధులతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్

చివ్వెంల(సూర్యాపేట) : వికలాంగ, వయోవృద్ధులకు ప్రతి ఒక్కరూ ఆసరాగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్ అన్నారు. దివ్యాంగజన్ కౌషల్ వికాస్- దివ్యాంగజన్ రోజ్గర్ సేతు కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామ శివారులోని స్నేహనిలయం అనాథాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, డిఫెన్స్ కౌన్సిల్స్ బొల్లెద్దె వెంకటరత్నం, బట్టపల్లి ప్రవీణ్ కుమార్, పెండెం వాణి, న్యాయవాదులు గుంటూరు మధు, మోదుగు వెంకట్ రెడ్డి, కట్ట సుధాకర్, ఏడ్ల విజయ్ కుమార్, సందీప్ కుమార్, పీటర్, సెమిలి పాల్గొన్నారు.

ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం

సూర్యాపేట : స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్ మాట్లాడుతూ.. జీవితంలో సమస్యలు సహజమని, వాటిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సూర్యాపేటటౌన్ : నియోజకవర్గం వ్యాప్తంగా ప్రమాదాలు, అనారోగ్యంతో వైద్య సేవలు పొందిన 116 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని బుధవారం సూర్యాపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

సంక్షేమానికి కృషిచేయాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి కృషి చేయాలని జై భీమ్ కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్ కోరారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గం డప్పు, కోలాటాల కళాకారుల కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు.

యూరియా సరఫరా చేయాలి


మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు, రైతులు

పెన్‌పహాడ్: రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో పొలాల్లో ఉండాల్సిన రైతులు రైతు సహకార కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరుతూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సహకార కేంద్రం ఎదుట ప్రధాన రహదారిపై రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ఇద్దరు బీజేపీ కేంద్ర మంత్రులు ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి యూరియా తెప్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, ఎస్ఐ గోపికృష్ణలు అక్కడకు చేరుకుని రైతులకు యూరియా అందిస్తామని హామీ ఇవ్వడంతో వారు రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి


సూర్యాపేట : విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

సూర్యాపేట : ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో విద్యార్థులకు రక్షణ చట్టాలు, భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాల ఎంపిక, ఒత్తిడిని అధిగమించడం, వేధింపులపై ఫిర్యాదు వంటి అంశాలపై డీఎస్పీ ప్రసన్నకుమార్ అవగాహన కల్పించారు. వేధింపులపై డయల్ 100, షీటీమ్స్ 8712686056కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ చట్టాలు, మహిళా భద్రతపై అవగాహన

నాగారం : మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా షీటీం ఎస్ఐ నీలిమ అన్నారు. పోలీస్ ప్రజా భరోసా, ఆత్మహత్యల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు బాలికల రక్షణ చట్టాలు, మహిళా భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాగారం సర్కిల్ సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఐలయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఎండీ శిరీన్, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఐ గోపికృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలోని పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన పోలీస్ భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సైబర్ క్రైమ్, పోక్సో యాక్ట్, విద్యార్థినుల భద్రత, రక్షణ, చట్టపరమైన హక్కులపై చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, ఉపాధ్యాయులు గుర్రాల సోమయ్య, కానిస్టేబుల్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపౌరుడు బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

సూర్యాపేట : బీజేపీ చేస్తున్న ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రతి పౌరుడు ఉద్యమించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ పిలుపునిచ్చారు. బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని పలు వార్డులలో ప్రజలకు ఓటు చోరీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఓటు చోరీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుధీర్ రెడ్డి, వినయ్ నాయుడు, కరీముల్లా జావిద్ బేగ్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలి

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : అండర్ 17, 14 బాలబాలికల సూర్యాపేట నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను విజయవంతం చేయాలని ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్, ఎంఈఓ ధారాసింగ్ కోరారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12న ఆత్మకూర్ (ఎస్), చివ్వెంల, పెన్‌పహాడ్, సూర్యాపేట మండలాల కబడ్డీ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఆయా మండలాల విద్యార్థులు శుక్రవారం ఉదయం 9.30గంటలకు క్రీడా ప్రాంగణంలో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రవి, మల్లారెడ్డి, చౌదర్‌రెడ్డి, పీడీలు లింగయ్య, సైదులు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో దివ్యాంగ మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన కనుకుంట్ల లింగయ్యను కఠినంగా శిక్షించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్గొండ నాగయ్య, దివ్యాంగ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు కురివి సైదులు కోరారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. వారిలో దేవులపల్లి వెంకటేష్, కొప్పుల కళింగ రెడ్డి, దొండ వెంకన్న తదితరులున్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం


సూర్యాపేటటౌన్ : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి


సూర్యాపేట అర్బన్: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సూర్యాపేట : నిజాం నిరంకుశత్వ పాలనలో దొరల గడీలకు ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్రబోయిన సైదులు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం సూర్యాపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు భావితరాలకు ఆమె పోరాట పటిమను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. చాకలి ఐలమ్మ తెగువతో బీసీలు తమ హక్కుల సాధనకు ఐక్యమై పోరాడాలన్నారు. కార్యక్రమంలో బైరోజు మధనాచారి, కక్కిరేణి నాగేంద్రబాబు, కొమ్ము నాగయ్య, కూరాకుల శ్యామ్, ముత్యం, నాగేంద్ర బాబు, నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ వర్ధంతి

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాళులర్పించారు.

సూర్యాపేట అర్బన్: సూర్యాపేటలోని మినీ ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పెట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానికంగా ఐలమ్మ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం కమిటీ సభ్యులు ఏలుగురి జ్యోతి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, నరసింహ రవి, సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి సాయి కుమార్, రాంబాబు, చినపంగి నర్సయ్య, ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి బత్తుల సుధాకర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని తిరుమలగిరిలో బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ఆమె విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం మండల శాఖ అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, దామెర శ్రీనివాస్, రాంప్రభు, లక్ష్మయ్య, ప్రవీణ్, లింగయ్య, ఎల్లంల యాదగిరి, రాము గౌడ్, చేను శ్రీనివాస్, బ్రహ్మం, మురళీ, వెంకన్న, నలుగూరి రమేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని తిరుమలగిరిలో బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ఆమె విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం మండల శాఖ అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, దామెర శ్రీనివాస్, రాంప్రభు, లక్ష్మయ్య, ప్రవీణ్, లింగయ్య, ఎల్లంల యాదగిరి, రాము గౌడ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : భూమి కోసం బుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన బహుజన బతుకమ్మ తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం తుంగతుర్తిలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వడ్లకొండ వెంకన్న, పూసపల్లి యాదగిరి ,పూసపల్లి శ్రీనివాస్, నరసయ్య పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం అజరామరం

తుంగతుర్తి: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు గుండగాని దుర్గయ్య, తునికి సాయిలు, గోపగాని రమేష్, మిర్యాల వెంకట్ నర్సు, చింతకుంట్ల సురేష్, సింగం లింగయ్య, గోపగాని వెంకన్న, నల్లబెల్లి వెంకటేష్, మల్లికార్జున్, వెంకటేష్, రాంబాబు, సాయికిరణ్, సురేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలో బుధవారం చాకలి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, దాసరి సోమయ్య, జలేందర్, పోలెబోయిన కిరణ్, విక్రం, ఆంజనేయులు పాల్గొన్నారు. అదేవిధంగా తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో ఐలమ్మ చిత్రపటానికి ఎంఈఓ బాలునాయక్, హెచ్ఎం కుంభం ప్రభాకర్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.

నూతనకల్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు వీరమల్ల వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం నూతనకల్‌లో రజక సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు చిల్పకుంట్ల గ్రామంలో వేర్వేరుగా ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నెల్లుట్ల మహేష్, వీరమల్ల శ్రీను, మైలారపు ఉప్పలయ్య, వంశీ పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్: చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూపోరాటాలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కుడకుడ లెనిన్‌నగర్‌లో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి మోటకట్ల జయమ్మ, టీయూసీఐ నాయకులు పుప్పాల అంజయ్య, గంట జలేందర్, బాలస్వామి పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం చివ్వెంల మండలం కుడకుడ గ్రామంలోని లెనిన్ నగర్‌లో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర అఖిల్, సంతోషి మాత, జయమ్మ, అంజయ్య, జలేందర్, బాలస్వామి, పద్మ, గౌరమ్మ, రహమతి, మీనాక్షి, శ్రీదేవి, ధనలక్ష్మి, ఉపేందర్ పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూడి వెంకటేశ్వర్లు, కందె భిక్షం, దేవరకొండ వెంకన్న, పిచ్చయ్య పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం


సూర్యాపేట అర్బన్: మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు


పెన్‌పహాడ్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

పెన్‌పహాడ్: అంతర్గత రోడ్లు, మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పల్లె ప్రగతి పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల అసైన్మెంట్ భూములను బలవంతంగా గుంజుకున్నదని పట్టాలు పేదల దగ్గర.. భూమి ప్రభుత్వం దగ్గర ఉన్నదని వెంటనే పేదల భూమిని పేదలకే ఇవ్వాలన్నారు. మండలంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లాలుకు అందజేశారు. వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, వీరబోయిన రవి, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ కృష్ణ, ఇరుగు రమేష్, నెమ్మాది పీరయ్య, శ్రీకాంత్, ముత్తయ్య, రాజేష్, అడివయ్య, లక్ష్మమ్మ, వెంకన్న, శివ, నాగరాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

సూర్యాపేట అర్బన్: సూర్యాపేట పట్టణంలోని 96 డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే అర్హులైన పేదలందరికీ పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. వారిలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జాంగీర్, మామిడి సుందరయ్య, షేక్ సైదులు, పిట్టల రాణి, మల్లయ్య, జానకి రాములు, వట్టె ఎర్రయ్య, కప్పల సత్యం, బుద్ధ సంతోష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ హరికిషోర్‌శర్మకు అందజేశారు. వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కోట గోపి, సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు కుమార్, వెంకటేశ్వర్లు, భిక్షం, వెంకన్న, పిచ్చయ్య పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యాలయం తనిఖీ

నూతనకల్: ప్రభుత్వం సరఫరా చేసే యూరియాను రైతులకు సక్రమంగా పంపిణీ చేయాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా సరఫరాపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుకాణ యాజమానులు తమ దగ్గర ఉన్న యూరియా నిలవ్వల ఆధారంగా టోకెన్‌లను రైతులకు జారీ చేయాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ పాలన అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏఓ మల్లారెడ్డి, సీఐ నర్సింహారాజు, ఎస్ఐ నాగరాజు, ఏఈవో జానయ్య, గ్రామ పాలన అధికారులు ఉన్నారు.

దరఖాస్తులు పరిష్కరించాలి

అర్వపల్లి: రెవెన్యూ సదస్సుల సందర్భంగా రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది, జీపీఓలతో సమావేశం నిర్వహించారు. భూసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

సూర్యాపేట కలెక్టరేట్‌లో బుధవారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అవార్డులు అందజేశారు.


కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న కె.ప్రభాకర్, జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్, తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం


విష్ణుమూర్తి, జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్, పసునూరు, నాగారం


కె.సోమసుందర్, పీజీటీ, టీజీఎంఎస్, పసునూరు, నాగారం


శ్రీపాది ఉపేంద్ర, ఎస్ఏ బయోసైన్స్, జెడ్పీహెచ్ఎస్, పెన్‌పహాడ్


అభినవ్, ఎంపీపీఎస్, ఎస్‌జీటీ, డబ్ల్యూహెచ్ గోరెంట్ల, మద్దిరాల


పొన్నాల వనజ, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, ఆత్మకూర్.ఎస్


జి.ఇందిర, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, జాజిరెడ్డిగూడెం


భూపతి స్వరూపరాణి, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, అర్వపల్లి


వలవోజు సులోచన, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, పాత సూర్యాపేట


షాహీన్‌షేక్, సీఆర్‌టీ, కేజీబీవీ, సూర్యాపేట


జిల్లేపల్లి జానయ్య, ఎస్ఏ పీఎస్, జెడ్పీహెచ్ఎస్, తిరుమలగిరి